Regd. No. H. 18. | విడిప్రతి 30 పైసలు | శుక్రవారం 28-1-72

సిలోన్ యాత్ర
భారత్ శ్రీవే ట్రావెల్సువారిచే ఫిబ్రవరి ఆఖరువారంలో నెల్లూరునుండి రెండవసారిగా బయలుదేరును.
వివరములకు:
శ్రీకృష్ణా ఫ్యాన్సీ అండ్ బుక్ సెంటరు
10/563 ట్రంకురోడ్డు — నెల్లూరు


# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 4


29-1-72 శనివారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
THE MOLLY MAGUIRES
మాలీ మ్యాగియర్స్
రిచర్డ్ హారిస్ సీన్ కానరీ నటించిన గొప్పచిత్రం (కలర్)

# నెల్లూరులో పెద్దప్రాణాలకే ప్రమాదం?

## ఆశలున్నవారు, అవకాశాల్లేనివారు

మొత్తానికి ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు కాంగ్రెస్ టికెట్ దారులను లబలబలాడిస్తున్నారు; మానసికంగా చిత్రహింస పెడుతున్నారు; చావకుండా బ్రతకకుండా అల్లాడిస్తున్నారు. నరసింహారావుగారినే వ్యక్తిగతంగా ఎందుకు పేర్కొంటున్నామంటే, అభ్యర్థుల నిర్ణయధోరణిచూస్తే, ఎలక్షన్ కమిటీకాని, అన్సారియిల్ సాహెబుగాని నామకార్థమేమోననిపిస్తుంది; నరసింహారావుగారి లిస్టుమీద వాళ్ళది ముద్ర వేసేవనేమోననిపిస్తుంది. హైదరాబాదుకు దూరంగావున్న ఈ పరిశీలకుడికి ఏర్పడిన అభిప్రాయమిది.

ఇంకో విషయం—అభ్యర్థుల సెలక్షన్ కు గైడ్ లైన్స్ నిర్దేశింపబడినాయన్నారు. ఆ మార్గదర్శక సూత్రాలముసుగులో జరుగుతున్నది వ్యక్తుల పూచకోతేనేమోననిపిస్తుంది. ఇంతకంటే ఒకసూత్రము, ఒక పద్ధతి, ఒక విధానము, ఒక ఆదర్శము, ఒక అర్హత, ఒకనీతి వున్నట్లు మాకనిపించడంలేదు. అగ్రకులాలను కునేవారిని, ముఖ్యంగా రెడ్లను మట్టుపెట్టడం కొట్టవచ్చినట్లు కనపడుతుంది. రాజకీయ త్రాసు ఒక వైపునుండి ఇంకోవైపుకు మొగ్గవచ్చు. ఆ మొగ్గ సోషలిజం వైపుకేనంటే మేము నమ్మలేము.

* * *

నెల్లూరుజిల్లాకు సంబంధించి అభ్యర్థుల నిర్ణయం గందరగోళంగా, అయోమయంగావుంది. ఒంగోలు జిల్లాలో సెలక్షన్ ధోరణి స్పష్టంగా కనపడుతుందికాని, నెల్లూరు జిల్లాకు సంబంధించి నంతవరకు ఆ విధంగాలేదు. ఒంగోలు జిల్లాలో మాజీ మంత్రి నారపరెడ్డిగారి వర్గం నిశ్శేషంగా తుడిచిపెట్టబడింది. నెల్లూరులో అటువంటి ధోరణి ఇంతవరకు కనపడలేదు; అభ్యర్థుల నిర్ణయం పూర్తిఅయితేకాని చెప్పలేము. మొత్తంమీద యీసారి పెద్దప్రాణాలకు ప్రమాదముంటుందా అనిపిస్తుంది!

నెల్లూరు జిల్లాలో నాలుగు సీట్లకు—మూడు హరిజన స్థానాలు, కోవూరు సీటు—అభ్యర్థులు ప్రకటింపబడ్డారు. మిగిలిన ఏడు సీట్లు ఢిల్లీనుండి బహుశా రేపో ఎల్లుండో ప్రకటిత మవుతాయి.

వెంకటగిరి, సూళ్లూరుపేట సీట్లకు

### ఎలక్షన్ ముచ్చట్లు

అనుకున్నట్లే ఓరేపల్లి వెంకటసుబ్బయ్య, పిట్ల వెంకటసుబ్బయ్యగారలు నిర్ణయించబడ్డారు. ఒక్క సర్వేపల్లిలోమాత్రం అనుకోని కె. పోలయ్య సెలక్టు అయ్యాడు. ఈయన రామిరెడ్డి దశరథరామరెడ్డి అభ్యర్థి. అయితే ఢిల్లీలో పోలయ్య ఎగిరిపోవచ్చునంటారు. రక్షణమంత్రి జగజీవన్ రాం, బి. రమణయ్య ఎం. ఎ. కు సిఫారసు చేశాడట; స్వయంగా ముఖ్యమంత్రితోనే చెప్పాడట. అందువల్ల సర్వేపల్లి రమణయ్యకు రావచ్చునేమోనని వూహ. కులతత్వాలు పోవాలని ఆదర్శోపన్యాసాలు చేస్తారుకాని, రమణయ్యకు జగజీవన్ రాం సిఫారసు చేశాడంటే, ఏతత్వంతో చేసినట్లు? రామిరెడ్డి దశరథరామరెడ్డి సిఫారసుజాబులతో ఢిల్లీకి పోయివున్నాడట. ఏమిచేసుకొనివస్తారో మరి! దశయ్య ఐంక్; సామాన్యంగా వదలడు!

శ్రీ ఆనం సంజీవరెడ్డికి సీటువస్తుందాలేదా అనేది పెద్దఅనుమానమైపోయింది. సంజీవరెడ్డి, వెంకటరెడ్డిగార్లు ఇద్దరికీ రాదనేది స్పష్టం. ఒక్కరికిమాత్రమేవస్తుంది. ఈవరి బామాన్ని వూహించే ఇద్దరూ దరఖాస్తు పెట్టడం, రాపూరులో ఎందుకైనా మంచిదని తమఅభ్యర్థిగా నరసింహప్రసాద్ చేత దరఖాస్తు పెట్టించడం జరిగింది. సాధ్యమైనంతవరకు సంజీవరెడ్డికే రావచ్చునని వూహ. కాని బ్రహ్మానందరెడ్డి వర్గంవారిని ఇతరజిల్లాల్లో పూచకోత కోయడం జరిగింది. ఆకోత సంజీవరెడ్డివరకురాదుగదా! సంజీవరెడ్డి కానప్పుడు, వెంకటరెడ్డికి రావడం బాయమంటున్నారు.



విజయారంభం!

గూడూరులో ఎస్. సి. ప్రశ్నే లేదనేది తేలిపోయింది; ముఖ్యమంత్రి స్వంత నోటితోనే చంద్రశేఖరరెడ్డికి చెప్పివేశాడట. అయితే తనకు ఇవ్వకపోతే ఇవ్వకపోయారు, శారదాంబను ఇవ్వమని అభ్యర్థించాడట; ఆమె గెలుపు బాధ్యతను తాను స్వీకరించగలనని హామీ యిచ్చాడట. కాని తాను నిర్ణయించే అభ్యర్థికి ఎస్. సి. చేసేట్లు ఎస్. సి. నుండి ముఖ్యమంత్రి మాట తీసుకున్నాడట. గూడూరుకు వేమారెడ్డి రామచంద్రారెడ్డి వ్రాయమనుకుంటుండినాము. కాని ఇప్పుడు ఆయనకూ రాదేమోనని పరిశీలకుల వూహ. ఇక్కడ ఒక మహిళకే ఇవ్వవచ్చునేకూడా వూహ. ఆ మహిళ

—కొరవ 8 వ పేజీలో

ఫోన్: 270

నెల్లూరు ఫైనాన్సు కార్పొరేషన్

తమ కార్యాలయమును కస్తూరిదేవినగర్ నుండి

అరబిందోనగర్ (జిల్లాకోర్టు ఎదురు) కు

4-2-1972 నుండి మార్చుచున్నారు

ఖాతాదారులు తేదిమార్పు గమనించ ప్రార్థన.

పదిహేనేళ్లుగా రవాణా యజమానులకు సేవజేస్తున్న వీరు
ఇకముందుకూడా ఖాతాదారులు తమ ఆదరాభిమానాలను
అందివ్వగలరని ఆకాంక్షించుచున్నారు.

# పత్తి తెగుళ్లు-నివారణ చర్యలు

యం. సి. యు. 5 ప్రత్తిపైరుకు నీరు పెట్టడం, ఎరువులు విరివిగా వాడడం, చాలా అవసరము. మామూలుగా యీ పైరుకు చీడ పీడలబాధగూడా చాలా ఎక్కువగానే వుంటుందని చెప్పాలి. కాబట్టి సస్య రక్షణనుగురించి ప్రత్యేకశ్రద్ధ తీసికోవాలి. ముఖ్యమైన చీడలు, తెగుళ్లను గురించి వివరంగా చూద్దాం.

పెంకుపురుగులు మరియు మిడతలు

ప్రత్తి విత్తనములు మొలకెత్తిన వెంటనే యీ క్రిములు ప్రత్తికాండమును ఆకులను కత్తిరించి పాడుచేయును. లేత వయసులో పై విధముగా పాడుచేయుటచే మొక్కల సంఖ్య తగ్గి పంట దిగుబడి తగ్గిపోవును.

నివారణ: ఎకరమునకు 2 నుండి 3 కిలోల బి. హెచ్. సి. 10% అనుమందు రెండుసార్లు 4, 5 రోజుల వ్యవధిలో చల్లవలయును.

త్రిప్సు (ఆకుముడత)

ఈ క్రిములు చాలా చిన్నవిగాయుండి లేత ఆకులు, కాండమునుండి రసమును పీల్చివేయును. మొక్క పెరుగుదలకు అవరోధము కలుగచేయును.

నివారణ: ఎకరమునకు 3, 4 కిలోల బి. హెచ్. సి. 10% ను పైరుపై చల్లవలయును. లేదా ఎండ్రిన 20 ఇ.సి, 28 మి.లీ. మందును 15 నుండి 20 లీటర్ల నీటిలో కలిపి చల్లవలయును.

ఒంగోలు
వ్యవసాయశాఖ

జాసిడ్సు: (పచ్చదోమ)

20 నుండి 25 రోజుల వయసుగల ప్రత్తి పైరును ఆశించి ఆకులనుండు రసమును పీల్చివేయును. యీ క్రిములు ఎక్కువగా ఆకుల క్రిందిభాగమునవుండి రసమున పీల్చి ఆకుల పచ్చదనమును కోల్పోవునట్లు చేయును. పచ్చదనము కోల్పోవుటచే ఆకులు ఆహార పదార్థమును తయారు చేసుకొనజాలవు. పైరును ఎదుగనీయక అపారనష్టమును గలుగచేయును.

నివారణ: రోగారుగాని, ఎండ్రినుగాని 25 మి. లీ. మందు 15 లీటర్ల నీటిలోకలిపి ప్రతి 4, 5 రోజులకు చల్లవలయును. స్ప్రే చేయునపుడు మొక్క అన్ని భాగములకు మందు పడునట్లు చూడవలెను. అట్లు చల్లుటవలన మొక్క అంతయు విషపూరితమైన రసముపీల్చి యీ క్రిములను పూర్తిగా నాశనము చేయును.

పచ్చపురుగు

ఈ క్రిమి ఆకులయందలి రసమును పీల్చి ఆకులను ముడుచుకొనునట్లు చేయును. అందువలన ఆకులు ఆహారము తయారు చేసుకొనుశక్తిని కోల్పోయి మొక్క పెరుగుదలకు నష్టము వాటిల్లును. 45 రోజుల పైరుపై యీ క్రిమి ఎక్కువగా కనపడును.

నివారణ: ఎండ్రిను 20 ఇ. సి. ని కాని, రోగారుమందుగాని 28మి.లీ.లను 15లీటర్ల నీటిలో కలిపి చల్లవలెను.

బోల్‌వరమ్సు

(మొగ్గ, కాయ తొలచుపురుగు)

ఈ క్రిమి 30 రోజుల వయసున్న

—తరువ 7 వ పేజీలో



ఈవిడు కృషి పండిట్ శ్రీ మల్లారెడ్డి (ఎడమ); హోస్పేట కర్షక శిష్యాచార్యుడు ఉలార శ్యామ రావ (వర్ధన స్వామి); మాండ్యానమీపం బి. మళ్ళిగెరె రైతు, చైతన్యానికి పరోపేరు ఉన ఉలార శ్యామ రావ (కరైప వస్వార)- వీరు తుంగభద్ర తోయాలతో (పైమాలి) బంగారం పండించి, అలనాటి విజయనగర వైభవాన్ని (పైన ఎడమమూల) ఐశ్వర్యాన్ని పునర్నిర్మించే కృషిలో భాగస్వాములు. ఈ రైతులు తమ పరిసరాల పైరుపంటల రూపురేఖలనే మార్చివేశారట.

నెల్లూరు, కోవూరు రైతులకు

# ఎం. సి. యు. 5 పత్తి మేలు!

**శ్రీ సన్నపరెడ్డి వెంకురెడ్డి**

వ్యవసాయలోకంలో విప్లవం అని దేశంలంతా దద్దరిల్లిపోతున్నది. ఐ. ఆర్. 8 వరి ఎకరాకు 7 పుట్లు పండింది. సంవత్సరానికి మూడుపంటలు వేయవచ్చు. అబ్బో! ఒక్క ఎకరంలో 21 పుట్లే యని రైతు బంగారుకలలు కన్నాడు. మిగతా ప్రాంతములసంగతి ఎలావున్నా నెల్లూరు, కోవూరు తాలూకాల రైతులకు మొలగొలుకులు, దొంగనెంబర్లే శరణ్యం అయినవి. అభ్యుదయ కర్షకుడుగా పేరపొందిన శ్రీ అల్లూరు కోటారెడ్డిగారు "ఐ. ఆర్. 8 జిందాబాద్", 'మొలగొలుకులు డౌన్ డౌను'అనే నినాదాన్ని యిద్చారు. రైతుల యొక్క అభ్యుదయం కాగితాలమీదనే మిగిలిపోయింది.

రెండుకారులు వరివేసేవారికి మొలగొలుకులు, దొంగనెంబర్లు గిట్టుబాటుగానే వున్నవి. రెండోకారు వరి వేయడానికి వీలుగాక వేరుశనగ, సజ్జ, రాగి మొదలైన వాణిజ్యపు పంటలువేసే వారి స్థితి చాల హీనముగ తయారయింది. ఈ వాణిజ్యపు పంటలలో యిటీవల వెలుకు ఒక్కసారి ఆకాశానికి ఎత్తి, అక్కడినుండి అథఃపాతాళానికి నెట్టివేసింది. వేరుశనగ ఎగుడు దిగుడుమార్కెట్‌లో రైతు వేగిపోతున్నాడు. రోజురోజుకు పెరిగిపోతున్న ఖర్చులతో తన రాబడిని చూచుకొన్నప్పుడు అతని గుండె ఎండిపోతున్నది. రైతు, కేవలం కాగితాలమీద లెక్కలుచూచి క్రొత్త రకాలపై ఎగబడటం అతని అవసరందృష్ట్యా సహజం. ప్రభుత్వంవారు నినాదాలు యివ్వడం, వాటిని పత్రికలవారు ప్రకటించడం సహజం. వీరిద్దరిమధ్య నలిగి పిప్పి అయేది రైతుమాత్రమే. ఇప్పుడు క్రొత్తగా 'ప్రత్తి' విప్లవం పుట్టింది. మనదేశంలో పండేపంట మన అవసరాలకు చాలడం లేదు. 6, 7 లక్షల బేళ్ల కొరత వున్నదని అంచనా. నిత్యజీవితంలో ఆహారం తరువాత గుడ్డ ప్రాముఖ్యం వహిస్తుంది.

రెండోకారుకు వరి వేయడానికి వీలుగాని పొలాలలో మిగతావాటికి బదులు ప్రత్తి వేయడం మంచిది. యిది అన్ని నేలలలోను పైరు అవుతుంది. చవుడు భూములలోను చక్కగా వస్తుంది.

ప్రత్తిలో కూడ వందమోస్తరే అనేక రకాలు వున్నవి. గతసంవత్సరం మన జిల్లాలో సీ ఐలెండ్, ఎం. సి. యు. 5,


## రెండవ కారుకు విత్తనాలు, ఎరువులు

నెల్లూరు జిల్లాలో రెండవకారు వేసే రైతులకు వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. భాస్కరరావు మంచి సౌకర్యం కల్గిస్తున్నారు. రత్న, ఐ. ఆర్. 20, కావేరి విత్తనాలను కిలో 60 పైసల వంతున ఇస్తారు. బయట కొనాలంటే ఇవి కిలో రూ 1-56లు. వ్యవసాయ డిపోల ద్వారా నత్రజని ఎరువుల సరఫరా చేస్తారట. సమితుల ద్వారా ఎరువులకు, తెగుళ్ళ మందులకు ఋణం ఇప్పించుటకు ప్రయత్నిస్తున్నారట. ఈ సదవకాశాన్ని రైతాంగం వుపయోగించుకొని, వరికోత్పత్తి గావించి, బాంగ్లాదేశ్ ప్రజలకు సహాయపడవలసిందిగా వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

కృష్ణ, హెచ్ 4, సాగుచేయడం జరిగింది. వీటిలో ఎం. సి. యు. 5; కృష్ణ మేలుగా తేలినవి.

ఎం. సి. యు. 5, కృష్ణకంటె ధర ఎక్కువగా వుంటుంది. నెల్లూరు స్పిన్నింగ్ మిల్లువారు ఎం. సి. యు. 5 ఎంత ప్రత్తి అయినా తీసుకొంటామని హామీ ఇస్తున్నారు. ఎం. సి. యు. 4, అనేదికూడా ఎం. సి. యు. 5 ధరే వుంటుంది. నెల్లూరుస్పిన్నింగ్ మిల్లువారే తీసుకొంటారు.

---




చెఱకు, వాణిజ్యపంట. అందులో మీకొరకు డబ్బు ఉంది. దానికి మీరు ట్రాంబే సుఫల ఎరువుల సముదాయం, యూరియా ఉపయోగించినట్టయితే, దిగుబడి, యింకా ఎక్కువగా ఉంటుంది. సుఫల, ఎన్.పి.కె. ను సమపాళ్లలలో అందచేస్తూ, నేలను మరింత ఎక్కువ సారవంతం చేస్తుంది. పుష్టి కలిగించే ఉపాహార పదార్థాలైన కాల్షియం, మెగ్నీషియం, సల్ఫర్‌లనుకూడా సమకూరుస్తుంది. అధిక దిగుబడికి, గడనాణ్యతకి, చక్కెర రాబడికి, సుఫలతో మీ చెఱకుపంటను పోషించండి.

చెఱకు పైరుకు కావలసింది

**సుఫల 15:15:15 20:20:2**

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.

[ ట్రాంబే యూనిట్ ] (కేంద్రప్రభుత్వ యాజమాన్య సంస్థ)

5-10-173, ఫతే మైదాన్ రోడ్, హైదరాబాద్ (ఆం. ప్ర.)

సుఫల

Kiron

